తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

ఆదివారం

05 ఏప్రిల్ 2026

Follow :




## బీసీల లెక్కలు తేల్చాల్సిందే..

**మాజీ ఎంపీ హనుమంత రావు**

**బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా ఎదగాలి**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**రంగారెడ్డి జిల్లా (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టదలచిన డిజిటల్ సెన్సెస్ ప్రక్రియపై మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంత రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో కుల గణన నిర్వహించే సమయంలో కేవలం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తూ ఓబీసీలను విస్మరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఓబీసీలు కూడా దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నారని, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో కూడిన వివరాలను సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేవలం హిందువుల ఓట్లతో గెలవాలని చూస్తున్న బీజేపీకి, ఓబీ ప్రయోజనాలు పట్టవా అని ఆయన నిలదీశారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందాలంటే రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్ సాధించాల్సిన అవసరం ఉండాలని పేర్కొన్నారు. అన్ని బిసి సంఘాలు సంఘటితంగా పని చేస్తేనే మన హక్కులను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవి,ఇతర బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10లక్షలకు 30 లక్షలిస్తా..

**డబ్బుల వర్షం కురిపిస్తామంటూ ఓ ముఠా మాయ**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** మంత్రాలకు చింతకాయలు రాలవు అనేది ఎంత నిజమో ఈ ఘటన నిరుపూస్తుంది కొన్ని డబ్బులు పెట్టుబడి పెడితే తాంత్రిక పూజలు చేసి భారీగా "పైసా బారిష్" (డబ్బుల వర్షం) కురిపిస్తామంటూ ఓ అమాయకుడిని బురిడీ కొట్టించి దోచుకుంది ఓ ముఠా స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల కు చెందిన భాష ను పైసా బారిష్ చేసి భారీగా డబ్బుల వర్షం కురిపించి ఇస్తామని ఓ ముఠా మాయ మాటలతో నమ్మించారు. రూ.10 లక్షలకు రూ. 30 లక్షలు ఇస్తామని చెప్పిన ముఠా సభ్యుల మాటలను నమ్మిన భాషా తన ఇద్దరు స్నేహితులతో కలిసి రూ. 9 లక్షల నగదుతో షాద్ నగర్ పట్టణంలోని సీఎస్కే వెంచర్ కు శుక్రవారం తెల్లవారుజామున చేరుకున్నాడు. ముఠా సభ్యులతో తాను తీసుకొచ్చిన డబ్బులను చూయించిన బాధితుడు మాట్లాడుతుండగానే ముఠాలోని



వ్యక్తులతో పాటు మరికొంతమంది వ్యక్తులు వచ్చి భాష చేతిలోని డబ్బును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. జరిగిన సంఘటనపై బాధితుడు భాష శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జరిగిన సంఘటనపై షాద్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేఎల్ వర్సిటీలో ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్

**మొయినాబాద్, ఏప్రిల్ 4 (జనంసాక్షి) :**

మున్సిపాలిటీ అజీజ్ నగర్‌లో కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ సక్సెస్ మీట్ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువత అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నదని, అందులో భాగంగా ఇలాంటి సక్సెస్ మీట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, యూనివర్సిటీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## బిసి రిజర్వేషన్లు మాకొద్దు.. రాజ్యాధికారమే ముద్దు

**బీసీ సంఘాలు సంఘటితమై పాలకులమవుదాం : బీసీ ఆత్మ గర్జన సభలో పలువురు నేతలు**

**హయత్ నగర్, ఏప్రిల్ 04( జనం సాక్షి) :** ఎల్బీనగర్ పరిధి లోని చింతలకుంట ప్రలవి గార్డెన్స్ లో బీసీ ఆత్మ గర్జన సభ ను బీసీ రాజ్యాధికార వేదిక ఆధ్వర్యంలో ఆర్ జివి మీడియా సౌజన్యంతో ఐతగోని రాఘవేంద్ర గౌడ్ అధ్యక్షతన సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు, బి సి ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త 70 సంవత్సరాలకు క్రితం మన తెలంగాణలో భూమికోసం, భుక్తి కోసం సాయుధ పోరాటాలు చేశామని, నేడు నీళ్లు, నిధులు, నియామకాల కోసం, విద్యా, ఉద్యోగం, వైద్యం కోసం నేడు తెలంగాణ ఉద్యమాన్ని చేశాం కానీ అధికారం గద్దల్లా తన్నుకొని పోయారు అగ్రవర్ణాల నాయకులు. మా బీసీలకు రిజర్వేషన్లు కావాలని, జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 47% ఇవ్వడానికి ఎన్నో అడ్డంకులు తెచ్చారు. మీరిచ్చే రిజర్వేషన్లు, సబ్ ప్లాన్లు,



మాకొద్దు రాజ్యాధికారమే ముద్దు అదే మా నినాదం అని గొంతు ఎత్తి చాటారు. పాలకులు మా శత్రువులు, అధిక సంఖ్యలో ఉన్నవారు అధికారంలో ఉండాలి కానీ, స్వల్ప సంఖ్యలో ఉన్న ఉగ్రవర్ణాల చేతులలో రాజకీయ పార్టీలు, రాజ్యాధికారం ఉన్నది అని వారు అన్నారు. ఇకనుండి మా బీసీ బిడ్డలకే ఓట్లు వేసుకుంటాం, బీసీలను ఓటు బ్యాంక్ గా మారుస్తాం, బీసీ రాజ్యాధికారమే ధ్యేయంగా, ప్రతి బీసీ బిడ్డ సైనికునిగా పని చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యను పెంచి పోషిస్తున్న, అధికార అగ్రవర్ణాలు విద్య, వైద్యాన్ని వారి చేతుల్లోకి తీసుకొని నిర్వీర్యం చేశారని వారు తమ ఆవేదనను వెలిబుచ్చారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి, ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేయాలని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాలకుల (పెద్దలు) రూపంలో ఉన్న గద్దలు, ప్రభుత్వ విద్యను అంతం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన బీసీ లందరూ ఒకటై ఓటు వజ్రా ఆయుధాన్ని ప్రయోగించి, రాజ్యాధికారం అని పీఠాన్ని అధిరోహించి బీసీలకు న్యాయం చేయాలని వారు కోరారు. మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ, దేశంలో ఎక్కువ జనాభా కలిగిన ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం ఎంతో విచారకరమని వారు అన్నారు. బీసీ లందరూ ఐక్యమత్యంతో బావ వ్యాప్తి సోషల్ మీడియా ద్వారా విపరీతంగా జరగాలని, బీసీ సంఘాలను సంఘటితం చేసి, బీసీ ఉద్యమానికి రాజకీయ త్యాగాలు చేయాలని వారు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల సమన్వయ వేదిక అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, గుజ్జ సత్యం, మన ఆలోచన సమితి అధ్యక్షుడు కటకం నర్సింగరావు, ఎర్రమాద వెంకన్న నేత, పల్లె రవికుమార్ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గొపా అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్, సుప్రజా హాస్పిటల్ ఎండి సిగ విజయ్ గౌడ్, డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్, అరుణోదయ సాంస్కృతిక నిర్మల, పాలకూరి అశోక్, ఈశ్వరమ్మ యాదవ్, వేములయ్య గౌడ్, రామకోటి, కే వి గౌడ్, పిడికిలి రాజు, గజ్జె శ్రీనివాస్ గౌడ్, రామకోటి, చామకూర రాజు, మనోహర్, డాక్టర్ విజయ రాణి, కొమ్ము రమ, మీనం శ్యామ్, తల్వార్ తాత, బీసీ సంఘాల నాయకులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి

## సీఎం హాజరు ఖండన

### ఎస్ఎఫ్ఐ ఖండన




**అబ్దుల్లాపూర్మెట్ (జనంసాక్షి):** ప్రైవేట్ పాఠశాల ప్రారంభానికి ముఖ్యమంత్రి హాజరవడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఏవీఎన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై సమాజానికి తప్పుడు సందేశం ఇస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పే ప్రభుత్వం, మరోవైపు ప్రైవేట్ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా వ్యవహరించడం బాధాకరమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రైవేట్ విద్యాసంస్థల ప్రారంభోత్సవాలకు హాజరవడం సిగ్గుచేటు చర్యగా అభివర్ణించారు. ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# యాచారం పాస్టర్ అసోసియేషన్

## ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్



**యాచారం, (జనంసాక్షి):** మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం యాచారం సర్పంచ్ అనిత శరణం, క్రిస్టియన్ కార్పొరేషన్ కో ఆర్డినేటర్ నియోజకవర్గం ఇంచార్జి చెరుకూరి రాజు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం విజయవంతనికై దాదాపు 300 మంది క్రైస్తవ సోదరులు యువత పాల్గొని సాయి శరణం గార్డెన్స్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఐక్యంగా ర్యాలీ నిర్వహించి అక్కడి నుంచి టెంట్ మినిస్ట్రీ చర్చిలో ముగించారు. సర్వ మానవాళి రక్షణ కొరకు సిలువలో ఏసుక్రీస్తు చేసిన త్యాగం ఎనలేనిదని పాస్టర్లంతా చెప్పారు. మానవాళి మెరుగైన ఆరోగ్యం కోసం దేహదారుఢ్యం కోసం క్రమం తప్పకుండా ప్రతి రోజు పరుగులు తీయాలని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవ, పాస్టర్లు, ఇబ్రహీంపట్నం ప్రెసిడెంట్ కరుణాకర్, ఇజ్రాయిల్, క్రిస్టఫర్, ఇమ్మానియేల్, ప్రభాకర్, శ్రీనివాస్,భాస్కర్, సామెల్, ఇర్మియ, జోసెఫ్, బాలు, రవికుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో హిందూ

# సమ్మేళనం ఏర్పాట్లు ప్రారంభం



**రాజేంద్రనగర్,(జనంసాక్షి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మణికొండలో హిందూ సమ్మేళనం నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 19 నుండి సాయంత్రం మణికొండ గోల్డెన్ టెంపుల్ వెనుక ఈ కార్యక్రమం జరగనుంది. స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా ఒక్కటై, "హిందువులంతా బంధువులం" అనే భావనతో సమాజ ఐక్యతను బలపర్చడం, సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువల పెంపొందన లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తి, సంస్కృతి, సామాజిక ఐక్యతపై చర్చలు, ఉపన్యాసాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హిందూ సమ్మేళన సమితి చైర్మన్‌గా ఇంద్రసేన రెడ్డి, అధ్యక్షుడిగా బుద్ధోలు శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి ఫణేంద్ర, కోశాధికారులుగా గాయత్రి, సోమన్ వ్యవహరిస్తున్నారు. అలాగే శైలజ, హేమలత, నరేంద్ర, సురేఖ, బిందు, మెహర్ జ్యోతి, దిలీప్ కక్కడ్ సన్నాహక సహ కార్యదర్శులుగా, కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

# ప్రైవేటుకిచ్చిన టెండర్లు వెంటనే రద్దు చేయాలి

- టెస్కో నుండే ఏక రూప వస్త్రాలను కొనుగోలు చేయాలి
- తెలంగాణ చేనేత కార్మిక సంఘం డిమాండ్
- పోరాటాలకు సిద్ధం కావాలని చేనేత కార్మికులకు పిలుపు
- సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్



**ముషీరాబాద్, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** రాష్ట్ర విద్యా శాఖ, గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారు చేయాలని 105.54 కోట్ల రూపాయల ఆర్డర్ ను ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో కు ఇచ్చిందనీ, ఇచ్చిన ఆర్డర్ ను రద్దు చేస్తూ.. ప్రయివేట్ వ్యక్తుల దగ్గర కొనుగోలు చేయుటకు విద్యా శాఖ తీసుకున్న నిర్ణయాన్ని, వారికి ఇచ్చిన టెండర్ ను రద్దుచేసి టెస్కో నుండే ఏక రూప వస్త్రాలను కొనుగోలు చేయాలనీ తెలంగాణ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 393 చేనేత పారిశ్రామిక సహకార సంఘాలలో పని చేస్తున్న వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోతారని, చేనేత కార్మికుల పొట్టన కొట్టి వారి బ్రతుకులు నడి బజార్లో పడేయడమేనని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేయాలని, ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వం పై ఉన్నదని, ప్రభుత్వం తమ భాధ్యత మర్చిపోతే ఉద్యమాలు పోరాటాల ద్వారా ప్రజలే గుర్తు చేస్తారనీ అన్నారు. ఆ బాధ్యత చేనేత కార్మికులు, చేనేత పరిశ్రమ శ్రేయోభిలాషుల పై ఉన్నదని చెప్పారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం పిలుపుతో జరిగిన పోరాటాల వల్ల వేలాదిమంది చేనేత కార్మికులకు రుణమాఫీ, నేతన్న భరోసా పథకం అమలు అయ్యిందన్నారు. జియో టాగ్ ఉన్న చేనేత కార్మికులకు 2000/- రూపాయలు అనుబంధ కార్మికులకు 500/- చొప్పున వారి వారి అకౌంట్‌లలో జమ చేశారన్నారు. 13 సంవత్సరాల నుండి ఎన్నికలు జరగకుండా ఉన్న చేనేత పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని చేనేత కార్మికుల పోరాటం వల్లనే కొలిక్కి వచ్చి సహకార సంఘంల ఓటరు లిస్టులు తయారు చేయుటకు ఆదేశాలు వచ్చాయని గుర్తు చేశారు. అలుపెరగని పోరాటాల వలననే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, పోరాటాలలో పాల్గొని విజయవంతం చేసిన చేనేత కార్మికులకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ టెస్కో నుండి కొనుగోలు చేయకుండా అడ్డ దారిన ప్రవేశ పెట్టిన టెండర్ల విధానానికి వ్యతిరేకంగా భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని చేనేత సోదరులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. తక్షణమే ప్రభుత్వం త్రిఫ్ట్ పథకం లో ప్రభుత్వం చేయాల్సిన పది నెలల డిపాజిట్, నేతన్న భీమా పథకంలో టెస్కో నుండి ఇవ్వాల్సిన రెండు సంవత్సరాల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రైవేట్ వ్యక్తులకిచ్చిన టెండర్లను రద్దు పరచాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను

## సద్వినియం చేసుకోవాలి



### చేవెళ్ల మున్సిపల్ వైస్ ఛైర్మన్ కాసుల రాము గౌడ్

**చేవెళ్ల, (జనంసాక్షి):** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్విని యం చేసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్ తెలిపారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో కేసారంలో ఆలూరు పి. హెచ్.సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా 30 మంది గ్రామస్థులు ఆరోగ్య పరీక్షలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాము గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో షుగర్, బీపీ. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆలూరు పిహెచ్ సి ఇంచార్జ్ డాక్టర్ డా.బాలకృష్ణ, కే.లావణ్య పాల్గొన్నారు.

## మణికొండలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం విజయవంతం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** మణికొండ పరిధిలోని డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్‌లో శనివారం ఉదయం స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది కాలనీ వాసులు, స్వచ్ఛంద సేవకులు, సీనియర్ సిటిజన్స్, జిహెచ్ఎంసి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, హుడా కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య, హుడా, ఎంప్లాయిస్ కాలనీల నివాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ, మురుగు సమస్యల పరిష్కారం, ప్లాస్టిక్ నియంత్రణ, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించారు. అలాగే పాల్గొన్న జిహెచ్ఎంసి సిబ్బందికి సబ్బులు పంపిణీ చేశారు.

## 7న నిమ్స్‌లో మహిళలకు

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

### నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ నగరి బీరప్ప వెల్లడి



**ఖైరతాబాద్, ఏప్రిల్ 04 (జనంసాక్షి) :** పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణా ళిక, ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ఆసుపత్రి పరిపాలన విభాగం ఆధ్వర్యం లో ఏప్రిల్ 7 న నిమ్స్ రేడియేషన్ ఆంకాలజీ వేయి టింగ్ హాల్ ఆంకాలజీ బ్లాక్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళల కోసం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, కౌన్సెలింగ్, అవ గాహన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిమ్స్ డైరె క్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. ఈ శిబిరం ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ గర్భద్వార క్యాన్సర్ పై దృష్టి సారించనుందని, నిమ్స్‌లోని రేడి యేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, సర్జికల్ ఆంకాలజీ, గైనకాలజీ విభాగాల నిపుణులు పాల్గొ ని సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. ఈ శిబి రం ద్వారా మహిళల ఆరోగ్యంపై దృష్టి క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం నిపుణుల వైద్య సల హాలు నివారణ చర్యలపై అవగాహన లక్షణాలు, చికిత్సలపై మార్గదర్శనం అన్ని విభాగాల నిపుణు లు పాల్గొని స్క్రీనింగ్, గైడెన్స్, కౌన్సెలింగ్ అందిస్తా రని ఆయన తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ముందస్తు గుర్తింపు ద్వారా మెరుగైన ఫలితాలను పొందాలని డైరెక్టర్ పిలుపునిచ్చారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం

### శ్రీరామ్ నగర్ సర్పంచ్ గీతమైపాల్



**మొయినాబాద్, (జనంసాక్షి):** గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేర్చడంలో దశల వారిగా అభివృద్ధి వనులు నిర్వహి స్తున్నామని శ్రీరామ్ నగర్ సర్పంచ్ ఏర్పుల గీతమైపాల్ అన్నారు. శనివారం మండల వరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలు తనను ఎన్నుకున్నందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా కృషి చేస్తున్నామన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గ్రామంలో తడి, పొడి చెత్త వేరు చేయడం, వరిసరాల పరిశుభ్రత, పాఠశాలల అభివృద్ధి, ప్రజలకు త్రాగునీటి సమస్య ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింద న్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలతో తెలుసుకోని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సూచించారు. గ్రామస్తులందరు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుమలతమెన్రెడ్డి, వంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, వార్డు సభ్యులు అమరేందర్రెడ్డి, రమేష్, రాజు, ప్రభాకర్, జంగయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంచడానికి పోటీ పరీక్షలు

- 50 పాఠశాలలు 6 ప్రైవేట్ పాఠశాలల నుండి 600 మంది విద్యార్థులు హాజరు
- మండల విద్యాధికారి శేరి మైపాల్ రెడ్డి



**యాలాల (జనంసాక్షి) :** విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెంచడానికి పోటీ పరీక్షలు దోహదపడు తాయని మండల విద్యాధికారి శేరి మైపాల్ రెడ్డి పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా యాలాల్ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నిర్వహించిన మండల్ టాలెంట్ సెర్చ్ పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని ఎంఈఓ వేల్లడించారు .ఈ సందర్భంగా ఎంఈఓ శేరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న పిఎస్ ,యుపిఎస్ 50 పాఠశాలలు 6 ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం సుమారు 600 మంది విద్యార్థులలో 450 ప్రభుత్వ, 150 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. రాత పరీక్ష రూపంలో ఈవీఎస్ తెలుగు , ఇంగ్లీషు, గణితము టీవీ ఎస్ జీకే అంశాల్లో పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు ఎస్.ఎ 1పరీక్షలకు సిద్ధం చేసే ఉద్దేశంతో యం.ఆర్ సి ద్వారా అన్ని సబ్జెక్టులపై సుమారు 200 ప్రశ్నలతో 1000 ప్రశ్నలు ప్రిపరేషన్ మెటీరియల్‌ను రూపొందించినట్లు ఎంఈఓ తెలియజేశారు.ఈ పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) అనుమతితో ప్రతి పాఠశాలలో నిర్వహించబడిందని ఇట్టి పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు యం.ఆర్.సి ఎంఈఓ యాలాల్ తరపున మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందజేశారు.ఇలాంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, వివేచనా శక్తి, అవగాహన, సృజనాత్మకత, పోటీతత్వం పెరుగుతాయని తెలిపారు. అలాగే గణితంలోని నాలుగు ప్రధాన ప్రక్రియలు ప్లస్, మైనస్, ఇంటూ, డివైడెడ్ మరియు సాధారణ జ్ఞానం జనరల్ నాలెడ్జ్ వంటి అంశాల్లో అభ్యాసం మెరుగుపడుతుందని అన్నారు.గత 30 రోజులుగా అంకితభావంతో పని చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్పీలు అందరిని ఆయన అభినందించారు. విద్యార్థుల్లో కనిపించిన ఉత్సాహం చూస్తుంటే వారిలో మానసిక సైర్యాన్ని పెంచి మాకు ఇలాంటి పరీక్షలు ఇంకా రాసే అవకాశం వస్తే బాగుండు అనే జిజ్ఞాస వారిలో కనిపించిందని ఎంఈఓ అభిప్రాయపడ్డాడు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆర్పిలు, ప్రధానో పాధ్యాయులు, కృష్ణయ్య, సిద్రామేశ్వర్, శాంతప్ప, సుధాకర్, మల్లమ్మ, రమేష్ ఆర్పీలు ప్రభాకర్, దీపక్, గోవర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ ,రవి ,శశిధర్, మురహరి ,బాలకృష్ణ, సంజీవ్ ఏల్.ఎఫ్.హెచ్ .ప్రధానోపాధ్యాయులు ,యం.ఆర్.సీ సిబ్బంది, తల్లిదండ్రులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు మరియు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు పరీక్ష ప్రయోజనాలను తెలుసుకు న్నారు. ఇదే తరహా పరీక్షలను కాంప్లెక్స్ మరియు మండల స్థాయిలో జూన్ నెలలో మళ్లీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వేసవి తాపం నుండి ఉపశమనం

## ఆస్ట్రా డింపుల్స్ యూనివర్స్ స్కూల్ సేవా కార్యక్రమం




**మల్కాజిగిరి ఏప్రిల్ 4 (జనంసాక్షి):** పెరుగుతున్న ఎండల దృష్ట్యా సామాన్య ప్రజలకు, పాదచారులకు, నిత్యం ఎండలో శ్రమించే కార్మికులకు, పాఠశాల విద్యార్థులకు ఉపశమనం కలిగించేందుకు ఆస్ట్రా డింపుల్స్ యూనివర్స్ స్కూల్ ఒక అద్భుతమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది.పాఠశాల ప్రిన్సిపల్ దివ్య రాజ్ నేతృత్వంలో పాత నేరెడ్ మెట్ ప్రధాన రహదారిపైబాటసారులకు, దినసరి కూలీలకు చల్లని పుచ్చకాయ ముక్కలు, మజ్జిగ మరియు పుచ్చకాయ రసాన్ని పంపిణీ చేశారు. భానుడి భగభగలకు అల్లాడుతున్న ప్రజలకు ఈ ద్రవ పదార్థాలు ఎంతో ఊరటనిచ్చాయి.విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యతను నేర్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. స్కూల్ యాజమాన్యం తీసుకున్న ఈ చొరవపై స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దివ్య రాజ్ మాట్లాడుతూ,సమాజం పట్ల బాధ్యతగా మెలగడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాల విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందిం పేర్కొన్నారు.

# ఖానాపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తి

## మృతదేహం లభ్యం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ సర్వే నెం. 65లో ఉన్న ఓపెన్ ల్యాండ్ చెట్ల పొదల్లో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఈ మృతదేహం కుళ్ళిన స్థితిలో కనిపించినట్లు పెట్రోలింగ్ మొబైల్-03కు అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతుడు సుమారు 30-35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించారు. శవం తీవ్రంగా కుళ్ళిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. ప్రాథమికంగా పరిశీలించినప్పుడు, సుమారు 10 రోజుల క్రితం ఆ వ్యక్తి తన చొక్కాతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది.పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పంచ నామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మోర్చురీకి తరలిం చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ వ్యక్తి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు 8712568341, 8712663110 నెం.లకు తెలపాలని కోరారు.

# ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకిద్దాము

## షాద్ నగర్‌లో కరపత్రం విడుదల చేసిన ప్రజా సంఘాలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** ఇజ్రాయిల్ అమెరికా దేశాలు ఇరాన్ దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకిద్దామన్ని ప్రజా సంఘాల నేతలు అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నేతలు కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ...అమెరికా ఇజ్రాయిల్ దేశాలు వనరుల దోపిడీ కోసం ప్రపంచం మీద ఆధిపత్యం చేస్తుందన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు మీద,దాడులు చేస్తున్నాయన్నారు. యుద్ధాన్ని ప్రాణాంతక సమస్యగా విధ్వంసంగా క్రీడలగా భావిస్తున్నాయ న్నారు.ప్రపంచ బీభత్స పర్యావసనాలు అనుభవించవలసి పోతుందన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనా మీద హింసాకాండను ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్నట్టువంటి హింస కాండను భారత ప్రభుత్వం ఎందుకు ఖండించడం లేదన్నారు.ఇరాన్ భారత్ సంబంధాలు చారిత్రక పరిశీలన అనే అంశంపై స్కైబాబ,సామాజిక సంబంధాలపై యుద్ధం ప్రభావం అనే అంశంపై ప్రొఫెసర్ విజయ్,యుద్ధం ఆర్థిక పర్యవసనాలు భవిష్యత్ అనే అంశంపై రాఘవాచారి హాజరు కానున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టీజీ.శ్రీనివాస్,పాలమూరు అధ్యయన వేదిక నాయకులు రవీంద్రనాథ్,యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహులు,యూటీఎఫ్ నాయకులు బిజీలి సత్యం, వలిగే కృష్ణ,పౌర హక్కుల సంఘం నాయకులు తిరు మలయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు మిద్దె సత్యనారాయణ,,కురుమూర్తి పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిఆర్ఎస్ కైవసం

## చైర్మన్గా టేకుల సుదర్శన్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ముత్యాల శ్యామల ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠకు తెరపడింది. మున్సిపాలిటీ ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి... వైస్ ఛైర్మన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన టేకుల సుదర్శన్ రెడ్డి కి అభినందనలు తెలిపిన వారిలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి , జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , కమిషనర్ సుదర్శన్ , రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , సత్తు వెంకట రమణారెడ్డి ,ఉన్నారు.



# ఉప్పల్ చెరువు సుందరీకరణపై ప్రజల హర్షం

## మంత్రి స్పష్టీకరణ

**ఉప్పల్, (జనంసాక్షి):** వరంగల్ హైవే మార్గంలో ఉన్న ఉప్పల్ చెరువును సుందరీకరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై స్థానిక ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఇటీవల మీడియా సమావేశంలో ఉప్పల్ చెరువు అభివృద్ధిపై కీలక వివరాలు వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, ఉప్పల్ చెరువును ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి ప్రజలకు విశ్రాంతి, వినోదానికి అనువైన ప్రదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యావరణాన్ని కాపాడుతూ, అందమైన వాకింగ్ ట్రాక్‌లు, హరితవనం, లైటింగ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా చెరువు లోని అభ్యంతరకర నిర్మాణాలు, అక్రమ ఆక్రమణలను పూర్తిగా తొలగించి, చెరువు పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెరువుల అభివృద్ధి ద్వారా నగరంలోని పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఉప్పల్ ప్రాంతం మరింత ఆకర్షణీయంగా మారుతుందని, స్థానికులకు మాత్రమే కాకుండా ఇతర ప్రాంతాల ప్రజలను కూడా ఆకర్షించేలా చెరువును రూపుదిద్దుతామని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలపై స్థానిక ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ, త్వరగా పనులు పూర్తి చేసి చెరువును అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.



# మా భూములు మాకే కావాలి



- రైతులకు అండగా బీ ఆర్ఎస్ పార్టీ
- దోమ మండలం భట్లసందరాం, కొండైపల్లి , అనంతరెడ్డిపల్లి గ్రామస్తులు
- భూ బాధితులను పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**దోమ ఏప్రిల్ 04 (జనంసాక్షి):** ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో దోమ మండలం భట్ల సందరాం , కొండైపల్లి , అనంతరెడ్డి పల్లి , గ్రామాల నుంచి 830 ఎకరాల భూమి లాకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

మా భూములు మాకే కావాలి అని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి మా భూములకే ఎసరు పెట్టారని,గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. భూ బాధితులకు ,భట్ల సందరాం , కొండైపల్లి , అనంతరెడ్డి పల్లి , గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం అని,ప్రజల తరుపున పోరాటానికి సిద్ధంగా ఉంటాం అని, వారి పక్షాన ఎల్లవేళల ప్రభుత్వంతో కోట్లడడానికి సిద్ధంగా ఉంటాం అని తెలిపిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, దోమ మండల మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు బీ ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు చెల్లాపూర్ విద్యార్థులు

**కుల్కచర్ల, (జనంసాక్షి):** మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3వ తరగది విద్యార్థులు కోస్గి హరిప్రియ, పుట్టపహాడ్ అక్షరలు జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎన్నికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోస్గి సంతోష, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య విద్యార్థులను అభినందించారు. అనంతరం హెడ్మాస్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాలకు కూడ ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈనెల 27న హకీంపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీల్లో కూడా ఎన్నికయి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతనంగా నియమితులైన సభ్యులు

**నిజాంపేట్ ఏప్రిల్ 4(జనంసాక్షి):** పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ , ఆమోదంతో, డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి జిల్లా సెక్రెటరీ మొహమ్మద్ జాకీర్ జిల్లా సెక్రటరీ సంతోష్ ముదిరాజ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలియజేశారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్ , చిన్న రాజు ముదిరాజ్ , సజ్జు ఖాన్ , రామ్ చందర్ రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను

## పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 04 (జనంసాక్షి):** ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేవెళ్లలోని ప్రభుత్వ పాఠశాల



ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం లో వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచతంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, తదితరులు ఉన్నారు

## ఎక్మామిడి గ్రామంలో హజ్రత్ సయ్యద్ షా సాహెబ్ హుస్సేన్ ఖాద్రి జాతర ఉత్సవాలు

**నవాబుపేట్ ఏప్రిల్ 4(జనంసాక్షి):** ఎక మామిడి గ్రామంలో ఉర్స్ జాతర ఉత్సవాలను కమిటీ మైనార్టీ సభ్యుల ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు ఈ జాతరకు గ్రామ ప్రజలు అదేవిధంగా పలు గ్రామాల నుండి తండోపతండాలుగా ప్రజలు జాతరకు వచ్చి విజయవంతం చేయాలని దేవుడి ఆశీస్సులు అందరూ తీసుకోవాలని దర్గా కమిటీ సభ్యులు పేర్కొన్నారు మూడు రోజులుగా జరిగే ఉత్సవాలలో మొదటి రోజు రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు గంధం తీయడం జరుగుతుందన్నారు రెండవ రోజు రాత్రి తొమ్మిది గంటల నుండి తెల్లవారుజామున వరకు కావాలి నిర్వహించడం జరుగుతుందని మూడవరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.

గ్రామ సర్పంచ్ నర్మద మల్లారెడ్డి, మహమ్మద్ రఫీ మజీద్ సదర్, కమిటీ అధ్యక్షులు ఎస్.కె సలావుద్దీన్, ఉపాధ్యక్షులు సర్వర్, సెక్రెటరీ ఎండి తహార్ పాషా, జాయింట్ సెక్రెటరీ ఎస్.కె షకిల్, క్యాషియర్ సద్దాం హుస్సేన్, జైంట్ క్యాషియర్ ఎస్.కె ఆసిఫ్, జాయింట్ క్యాషియర్ ఎస్.కె షఫీ, ఎస్కే షాబుద్దీన్, ఎండి జాకీర్ హుస్సేన్, ఎండి సాజిద్ పాషా, ఎస్కే సలీం, ఎండి యూనిస్ ఖాన్, ఎండి హమీద్, మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుక




**మొయినాబాద్, ఏప్రిల్ 04, (జనంసాక్షి):** చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) 1991లో చైతన్య డిగ్రీ కళాశాలగా ప్రారంభమైన ఈ సంస్థ, 2019లో డీమ్డ్ యూనివర్సిటీగా అభివృద్ధి చెంది 35 సంవత్సరాల విద్యా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. 14వ పట్టభద్రుల దినోత్సవ వేడుకని ఘనంగా మరియు విద్యా వైభవంతో నిర్వహించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో ప్రముఖ అతిథులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థుల సమక్షంలో డిగ్రీలు ప్రదానం చేయడం జరిగింది. ఈ వేడుక విద్యాపై నిబద్ధతను యూనివర్సిటీ విద్యా నిబద్ధత, పరిశోధన, మరియు, సమగ్ర విద్యపై నిబద్ధతను ప్రతిభింబస్తుందని ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డాక్టర్ రామానుజ్ నారాయణ్, డైరెక్టర్ సియస్ఐఆర్, ఇన్స్టిట్యూట్ అఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ , ఒడిశా, ఆంధ్ర ప్రదేశ్ పూర్వపు పర్యాటక, పంచదార, కార్మిక మరియు ఉపాధి శాఖల మంత్రి అయిన ఏనుగాల పెద్ది రెడ్డి, యూనివర్సిటీ వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్. వి. పురుషోత్తం రెడ్డి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం డాక్టర్ రామానుజ్ నారాయణ్, డైరెక్టర్ సియస్ఐఆర్, ఇన్స్టిట్యూట్ అఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ , ఒడిశా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఉత్తేజకరమైన ఉపన్యాసాన్ని అందించారు. పట్టభద్రులను అభినందిస్తూ. "విద్య సమాజ అభివృద్ధికి కీలకమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. విద్యా విశిష్టత. పరిశోధన, మరియు సాంకేతికతలను ప్రోత్సహించడంలో చైతన్య యూనివర్సిటీ అగ్రగామిగా నిలుస్తోందని ప్రశంసించారు. ఆయన అలాగే, ఖనిజాలు మరియు పదార్థాల సాంకేతిక సంస్థ మద్దతునిచ్చి పరిశోధన చేయాలని సూచించారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని సామాజిక బాధ్యతతో అనుసంధానించడం అవసరమని తెలియజేశారు.గౌరవ అతిది ఆంధ్ర ప్రదేశ్ పూర్వపు పర్యాటక, పంచదార, కార్మిక మరియు ఉపాధి శాఖల మంత్రి అయిన శ్రీ. ఏనుగాల పెద్ది రెడ్డి గారు, "ఈ ప్రపంచం వేగంగా మారుతోంది. సాంకేతికత, ఆవిష్కరణలు, మరియు కొత్త అవకాశాలు ప్రతీ రోజూ ముందుకు వస్తున్నాయి. ఈ మార్పులకు మీరు సిద్ధంగా ఉండాలి. నేర్చుకోవడం ఎప్పటికీ ఆపకండి. "హ్ముతీఅఱఅస్త్ర ఱం ఖ శ్రీఅటవశ్రీశీఅస్త్ర యశీబతీఅవఎ" అనే సత్యాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోండి. విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన అంశాలు ఉన్నాయి: కష్టపడి పనిచేయడం, నమ్మకం, మరియు పట్టుదల. మీరు ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. విఫలం అనేది ముగింపు కాదు -- అది విజయానికి మొదటి అడుగు అని తెలియజేసారు, డాక్టర్ టి. పవన్ కుమార్, శాస్త్రవేత్త ఈ రసాయనశాస్త్రం, గౌరవ అతిథి భువనేశ్వరి మాట్లాడుతూ, "విద్యార్థులు వారి వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాలలో సమగ్ర ఆరోగ్యాన్ని ఎలా సంపాదించుకోవాలో వివరించారు. భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, భావోద్వేగ, ఆర్థిక మరియు మేధోపరమైన అభివృద్ధి ప్రాముఖ్యతను గురుంచి వివరించారు . ప్రపంచ దృక్పథంతో, నాయకత్వ లక్షణాలతో, ఆవిష్కరణలతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. యూనివర్సిటీ వ్యవస్థాపకుడు మరియు ఛాన్సలర్ డాక్టర్ సిహెచ్. వి. పురుషోత్తం రెడ్డి గారువిద్యార్థులకు ప్రసంగిస్తూ "విశ్వవిద్యాలయం ప్రపంచస్థాయి విద్యను అందించడంపై తన నిబద్ధతను వ్యక్తం చేశారు. విద్యార్థులు మరియు అధ్యాపకుల విజయాలను ప్రశంసిస్తూ, యూనివర్సిటీ భవిష్యత్ నాయకులను మరియు ఆవిష్కర్తలను ఎలా అభివృద్ధి చేస్తోందో వివరించారు. పట్టభద్రులు పట్టుదల, నిజాయితీ, మరియు అంకితభావంతో తమ కెరీర్లో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం 1127 మంది విద్యార్థి , విద్యార్థినులకు ( డిగ్రీ , పి జి , బి. టెక్ , బి. ఫార్మసీ మరియు పి హెచ్ .డి . ) పట్టాలు అందజేసినారు ... అనంతరం నంతరం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థి , విద్యార్థినులు తో పటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఒ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ . సాత్విక రెడ్డి , వైస్ ఛాన్సలర్ ఆచార్య జి. శంకర్ లింగం, ఒయస్డి డాక్టర్ కె . వీర వెంకటయ్య , రిజిస్ట్రార్ ఆచార్య యం. రవీందర్, డీన్స్ ఏ .రాజు , యస్ .కవిత , సిహెచ్ . ప్రత్యుష రెడ్డి , పి . సుగంధ దేవి , క్రిస్టోఫర్, ఎం. జగదీశ్వర్, జి . కుమారస్వామి , సి హెచ్ . సునీత , డి . దేవ్ కుమార్ , బి . అనురాధ , పలు విభాగాధిపతిలు , సిబ్బంది , విద్యార్థి , విద్యార్థినులు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఒ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గాదె రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం సామాజిక భాధ్యత


**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** మొక్కలు నాటడం అనేది ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత అని విశ్రాంత ఉద్యోగి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల సహాయ సంచాలకులు ఎడ్లపల్లి పుల్లయ్య తెలిపారు శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని 49వ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగళ్ళ దీపక్ చౌదరితో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు పుల్లయ్య మాట్లాడుతూ మొక్కలు నాటడం మరియు పర్యావరణాన్ని సంరక్షించడం అనేది ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా నాటిన మొక్కలను సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు విద్యార్థులతో మాతృభూమి మరియు పకృతి పట్ల ప్రేమను స్పందించడం మొక్కలు నాటకం యొక్క ప్రాముఖ్యత పై విద్యార్థుల దృష్టిని కేంద్రీకరించటం మరియు పర్యావరణాన్ని రక్షించటం తమ వంతు కర్తవ్యం గా వారికి లక్ష్యాలు తెలిసే విధంగా ప్రతి విద్యార్థితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ మాసంలో



మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతారని ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి సూర్యాపేట జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఏ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు ఇప్పించండి : ఆర్డీవోకు రైతుల వినతి

**నర్సాపూర్ (జనంసాక్షి) :** కాలేశ్వరం కాలువలో పోను మిగతా భూమికి రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతులు ఆర్డీవో కార్యాలయంలో  శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలేశ్వరం కాలువలో కోల్పోయిన భూ విస్తీర్ణం కాకుండా, సర్వే నంబర్లో ఉండే మొత్తం విస్తీర్ణాన్ని ఆన్లైన్ రికార్డు నుంచి గతంలో డిలిట్ చేసి, రైతుల కోరిక మేరకు యదావిధిగా రికార్డులో మార్చి 31న సరి చేశారని వెల్లడించారు. కాని రైతులకు వచ్చే రైతు భరోసా పరిహారాన్ని ఆపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులను అడుగగా ఇప్పటి పంటకు రైతు భరోసా రాదనని వచ్చే వర్షాకాలపు పంటకు వస్తదని చెబుతున్నారని వెల్లడించారు.. దీనిపై రైతులకు ఎలాంటి సమాచారాన్ని ఇవ్వలేదనీ, జిల్లా, మండల అధికారులు కలిసి రైతులపైన కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని మండిపడ్డారు. రైతులకు వచ్చే బెనిఫిట్స్ ఆపుతు తీరని నష్టం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.  పేద రైతులపై దయ చూపాలని, రెండో విడతలో పూర్తి డబ్బులు పడేలా చూడాలని రైతులు



విన్నవించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సుమారు 61 మంది రైతులకు రైతు భరోసా పడలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు జనార్దన్ గౌడ్, రామకృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జీవితాల్లో నింపడమే నా లక్ష్యం

- ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు ఉచిత శిక్షణ తరగతులు
- సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగ యువతకు పిలుపు
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కడ్తాల్ ఏప్రిల్ 04(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ,నిరుపేద యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.శనివారం కడ్తల్ మండలంలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులకు సన్నదమయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల వారీగా ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ,ఆర్థికంగా వెనుకబడిన యువతకు తోడ్పాటును అందించాలనే లక్ష్యంతో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సరైన మార్గదర్శకత్వం,నాణ్యమైన శిక్షణ అవసరం,కానీ గ్రామీణ ప్రాంతాల్లోని చాలామంది యువతకు ఈ అవకాశాలు అందుబాటులో లేవని గుర్తించి,ఈ లోటును దృష్టిలో పెట్టుకుని ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ప్రామాణిక పాఠ్యాంశాలతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందిస్తామని చెప్పారు.అంతేకాకుండా,విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పరీక్షలు,మాక్ టెస్టులు నిర్వహిస్తూ పోటీ పరీక్షలకు యువతను సన్నద్ధం చేస్తామన్నారు.గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ ఉండి,వారికి సరైన శిక్షణ ప్రమాణాలు లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని,ఈ కోచింగ్ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత కలలను నిజం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.ఐక్యత పౌండేషన్ కల్పిస్తున్న ఇట్టి అవకాశాలను నిరుద్యోగ యువత స్వద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ఐక్యత పౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,కి నిరుద్యోగ యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్కల్ పహాడ్ సర్పంచ్ బనావత్ తేజీరాం,గోవింద పల్లి తండా సర్పంచ్ జాను రమేష్,స్థానిక నాయకులు అయోధ్య,జలీల్,రమేష్,రాజ్  కుమార్,కృష్ణ,మధు,సంతోష్,మల్లేష్,లక్ష్మీ నారి,గోవిందాయ పల్లి తండా వార్డు సభ్యులు భాస్కర్,బుజ్జి హనుమ,సికిందర్,జ్యోతి సంతోష్,స్థానికులు శంకర్, దశరథ్, సురేందర్, మల్లెష్,కృష్ణ,జైపాల్,ఐక్యత పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి సూర్యకాంత్‌కి ఘన స్వాగతం

**రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌నందు నిర్మించే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణా పనులకు ఆదివారం చేపట్టే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం రాష్ట్రానికి విచ్చేసిన దేశ ప్రధాన న్యాయస్థానం న్యాయమూర్తి సూర్యకాంత్‌కి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఇతర ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు.

# ఎంపీ రవిచంద్ర పరామర్శ



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి) :** ఇటీవల అనారోగ్యానికి గురై.. ఖమ్మం నగరంలోని స్థంభాద్రి ఆసుపత్రిలో చికిత్స  పొందుతున్న ఖమ్మం వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల భాస్కర్ రావు ను  రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం పరామర్శించారు. ఆయనకు అందుతున్న చికిత్స గురించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అక్కడే చికిత్స పొందుతున్న చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన హరిప్రసాద్ ను కూడా పరామర్శించారు. ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకులగాంధీ కూడా ఉన్నారు.

# గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి

**ఖండించిన చౌడాపూర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్**




**చౌడాపూర్, (జనం సాక్షి):** అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ నాయకుల దాడులు విధ్వంసమే పరమవదిగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయంపై దాడి చేయడం సరికాదని అన్నారు.  గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని చౌడాపూర్  బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు.

## మంజురై పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



**కొడంగల్, ఏప్రిల్ 4 (జనంసాక్షి)** : మంజురై పురోగతిలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. శనివారం కడా కార్యాలయంలో విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, పబ్లిక్ హెల్త్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్తు శాఖలు చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...వివిధ శాఖలకు సంబంధించి మంజూరై గ్రౌండింగ్ కానీ వివిధ అభివృద్ధి పనులను మొదలు పెట్టాలన్నారు. అత్యవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి, బీటీ రోడ్లు, బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దుద్యాల్ మండల సముదాయ భవన పనులను మే నెలాఖరులోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో ఈడబ్ల్యూఐడిసి ఎస్ఇ విజయ భాస్కర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ రవిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ పాల్గొన్నారు.

**క్షేత్రస్థాయిలో వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఆర్అండ్బి గెస్ట్ హౌస్ పనులను పరిశీలించిన కలెక్టర్ నూతన ఫర్నిచర్ సమకూర్చుకోవాలని అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలో అంతర్గత మురుగు కాలువలను పరిశీలించిన కలెక్టర్ సెప్టిక్ ట్యాంక్ నిమిత్తం స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తదనంతరం పట్టణ కేంద్రంలో నిర్మాణం గావిస్తున్న స్విమ్మింగ్ పూల్, చెరువు సుందరీకరణ, డిగ్రీ కళాశాల, దుద్యాల మండలంలోని ఎడ్యుకేషన్ హబ్ లో చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దుద్యాల్ తాసిల్దార్ కిషన్ నాయక్, ఇంజనీర్ విభాగం అధికారులు పాల్గొన్నారు

## క్రీస్తు పుట్టుక పరమార్థం

### యునైటెడ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, డాక్టర్ షద్రక్ సుధాకర్




**మోమిన్‌పేట ఏప్రిల్4 (జనంసాక్షి)** : ఏసుక్రీస్తు పుట్టుక పరమార్థం మానవాళికి పాప విముక్తి కలిగించడంతోపాటు దేవునితో సమాధాన పరచడం జరిగిందని యునైటెడ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ షద్రక్ సుధాకర్ పేర్కొన్నారు. మోమిన్ పేట మండల కేంద్రంలో శనివారం రన్ ఫర్ జీసస్, కార్యక్రమాన్ని కాసుల బాద్, గేటు నుంచి న్యూ మెథడిస్ట్ చర్చి వరకు సుమారు 600 మంది క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తు కొరకు పరుగు పందెంలో పాల్గొన్నారు. అనంతరం న్యూ మెథడిస్ట్ చర్చిలో సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ షద్రక్ సుధాకర్ మాట్లాడుతూ దేవుడు మానవ రూపంలో లోకానికి వచ్చి ప్రేమ, త్యాగం, సత్యం మరియు జీవ మార్గాన్ని బోధించి, పాపులను రక్షించడానికి, నిరీక్షణను ప్రసాదించడానికి ఆయన జన్మించారని అన్నారు. ఏసు క్రీస్తు సిలువపై వేలాడి ఉండగా ప్రభువు చివరిగా మాట్లాడిన ఏడు మాటలను క్రైస్తవులు గుర్తుతెచ్చుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట ఎస్సై, భరత్ భూషణ్,మండలంలోని అన్ని డినామినేషన్స్, పాస్టర్స్ మరియు యువజన సంఘం వాళ్లు రన్ ఫర్ యూనిటీ లో పాల్గొని తమ ఐక్యతను చాటుకొని పరుగు పందెములో ఓపికతో పరిగెత్తారు.





# అధికారుల చెట్ల ఆట

### అట్టహాసంగా నాటడం.. అనాథగా వదిలేయడం
### ప్రజల సొమ్ముకు గొడ్డలి పెట్టు
### కొందుర్గు మండలంలో పచ్చదనంపై వింత పోకడ



**కొందుర్గు (జనంసాక్షి)** : రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా గత 12 ఏళ్లుగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి హరితహారం, వనమహోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అయితే, రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో ఈ కార్యక్రమం ఆశించిన లక్ష్యాన్ని చేరుకోకపోగా, కేవలం ఆర్భాటంగానే మిగిలిపోతుందన్న విమర్శలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. మొక్కలు నాటే సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హడావుడి చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఆ ఫోటోలను పై అధికారులకు నివేదికల రూపంలో పంపి తమ బాధ్యత తీరిపోయిందని భావిస్తున్నారే తప్ప, నాటిన మొక్క ఎంతవరకు బతికింది? దానికి రక్షణ ఉందా? అనే విషయాలను గాలికి వదిలేస్తున్నారు. గ్రామాల్లో నాటిన మొక్కలకు కనీస రక్షణ కవచాలు (ట్రీ గార్డులు) లేకపోవడంతో అవి మేకలు, ఇతర పశువుల పాలవుతున్నాయి. లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన మొక్కలు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇలా నాశనమవుతుంటే, ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే సొమ్ము అడ్డగోలుగా రోడ్ల పక్కన పారవేసినట్లే ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాస్త్రీయ పద్ధతిలో గుంతలు తీయకుండా, మొక్కుబడిగా నాటడం వల్ల చిన్నపాటి గాలి వానలకే ఈ మొక్కలు రోడ్లపై పడిపోతున్నాయి. ఏటా కోట్లు వెచ్చిస్తున్నా, పచ్చదనం పెరగకపోగా పాత మొక్కల స్థానంలో కొత్తవి నాటుతూ అంకెల్లో గారడీ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మొక్కలు ఎక్కడ నాటాలి? అవి ఎంత ఎత్తు పెరుగుతాయి? అనే కనీస అవగాహన లేకుండా అధికారులు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్తూ హైటెన్షన్ కరెంటు వైర్ల కిందే పెద్దపెద్ద వృక్షాలుగా మారే మొక్కలను నాటడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఇప్పుడు ఆ చెట్లు పెరిగి వైర్లకు తగులుతున్నాయని, ప్రమాదాలు జరుగుతాయనే నెపంతో వాటిని నరికేస్తున్నారు.



**పజల సొమ్ము.. బూడిదలో పోసిన పన్నీరు:**

మొక్కను నాటడం నుంచి అది పెరిగే వరకు అయ్యే నీటి ఖర్చు, సంరక్షణ వేతనాలు అన్నీ ప్రజలు చెల్లించిన పన్నుల రూపంలోనే వెళ్తున్నాయి. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల వేలాది రూపాయల ప్రజా ధనం నీటిపాలవుతోంది. “నాటడం ఎందుకు.. నరకడం ఎందుకు?” అని మండల ప్రజలు నిలదీస్తున్నారు.

**ఇదేనా వన మహోత్సవం?**

ఒక ప్రభుత్వం పెట్టిన మొక్కలను మరో ప్రభుత్వం వచ్చినప్పుడు పట్టించుకోకపోవడం లేదా సాంకేతిక కారణాలు చూపి తొలగించడం వన మహోత్సవ స్ఫూర్తికే విరుద్ధం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, భవిష్యత్తులో విద్యుత్ లైన్లకు దూరంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు..

# చట్టం, పరిపక్వత సామాజిక బాధ్యత

### పియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు పిల్లోడి జస్వంత్ తేజ్

**బంట్వారం, ఏప్రిల్ 4( జనం సాక్షి)** : వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదు ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యత లతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులు–వివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవ సరమని సూచిస్తున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ టు (ఏ ) కింద ఇరవై ఒకటి సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2( బి) కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను “బాలుడు / బాలిక”గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడి నప్పటికీ, పురుషులు––మహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజి కంగా, చట్టపరంగా అసమానతలు ఏర్పడుతు న్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకంగా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి. 18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యతలపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి.



దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది. ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణించబడ తారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధారణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది. పురుషులు–మహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందరపాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య కాదు; దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ. వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.